ఆంధ్ర సాహిత్యపరిషత్ప్రకాశితము—సంఖ్య—౨౩

శ్రీరస్తు.

ఆంధ్ర
ధాతుమాల.



(పరిషత్పత్త్రికనుండి పునర్ముద్రితము)

కాకినాడ:
కాకినాడముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి
ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమునఁ
బ్రకటింపఁబడినది.

1930.

వెల రు 0-12-0.

ధాతుమాల.

ఈయాంధ్రధాతుమాలకు మూల మగు వ్రాఁతకాగితపుఁబ్రతి శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటు కార్యాలయమునఁ గల చిన్నయసూరిగారి లిఖితగ్రంథసముదయములో దొరకినది. ఇది చిన్నయసూరికృత మగునో కాదో సిద్ధాంతము చేయుటకుఁ దగిన ప్రబలాధారములు దొరక లేదు. మేమువిని నంతవఱకు సూరిగారిచే రచియింపఁబడిన వీక్రింది గ్రంథములె యున్నవి.

1. ఆంధ్రశబ్దశాసనము.
2. ఇంగ్లీషు లాచట్టముల భాషాంతరీకరణము.
3. చాటుపద్యములు.
4. రాణిగారిపట్టాభిషేకమునకు రచించినపద్యములు.
5. సంస్కృతబాలబోధ.
6. సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణము (చిన్నయసూరీయము)
7. ఆంధ్రశబ్దచింతామణివ్యాఖ్య.
8. బాలవ్యాకరణము.
9. నీతిచంద్రిక.
10. శబ్దలక్షణసంగ్రహము.
11. అక్షరగుచ్ఛము.
12. పద్యాంధ్రవ్యాకరణము.
13. విభక్తిబోధిని.
14. అకారాదినిఘంటువు.
15. విశ్వనిఘంటువు.
16. సుజనరంజనీపత్రిక.
17. ఆదిపర్వవచనము.
18. పచ్చయప్పగారిపైఁబద్యములు.

ఈగ్రంథమందు గ్రామ్యరూపములు పెక్కులు కానఁబడుచున్నవి దీనినిబట్టి యిది చిన్నయసూరికృతము కాదేమో యనిసంశయించుట కవకాశము గలదు. ఎట్లయినను దెనుఁగులో ధాతుపాఠ మింతదనుక లేదు కావున దీనిని బ్రకటించితిమి. ఇందలిగుణదోషములు విచారించుభారము పండితులదియై యున్నది.

దీనిపై విద్వాన్ కట్టి సాంబమూర్తి శాస్త్రిగారి యభిప్రాయము వెనుకవైపునఁ బ్రకటింపఁబడినది.

వ. అ.

శ్రీసరస్వతీవరదేవతాయైనమః

ధాతుమాల-పీఠిక.

ఈయాంధ్రధాతుమాలను లోకమునఁ బ్రకటించి యాంధ్రసాహిత్యపరిషత్తు తనముఖ్యవిధి నొకదానిని నిర్వర్తించినది. సాధారణముగా గ్రంథనిబద్ధము లగుభాషల కెల్ల వ్యాకరణ ముండితీరును. ఏకాలమునం దేయేపదములు వాక్యములు నెట్టిపరిణామమును బొందినవో తెలుపుటయును బహుశిష్టజనవ్యవహారారూఢపదములు మాత్రమే ప్రయోగార్హము లని శాసించుటయే వ్యాకరణముల ప్రయోజనము. ఎల్లభాషలందును దొలుదొల్తఁ బరిమితము లగుక్రియాపదములు మాత్రమే యుండి యవసరముల ననుసరించి కాలక్రమమున నితరపదములకూడికచే నపరిమితము లగు నని కొందఱు పండితు లందురు. సంస్కృతభాషయందలి పదము లన్నియు ధాతుజన్యములే యని పాణినీయవ్యాకరణమునందలి వ్యుత్పత్తిపక్షము దెల్పుచున్నది. తెనుఁగుభాషయందలి కాలు చేయి కన్ను ముక్కు మొదలగుపదము లన్నియు ధాతుజన్యములే యని పలువురు పండితు లనుచున్నారు. కాని ధాతురూపములు నామములుగాఁ బరిణమించినవో నామములనుండి ధాతువులు జనించినవో నిర్ణయించుటమాత్ర మలవికానిపని. ఈసంశయ మాంధ్రభాషావిషయమున నత్యధికముగానే కలదు. నేను మేము నీవు మీరు వాఁడు వారు అను ద్వ్యక్షర సర్వనామములందలి ద్వితీయావయవములే ప్రకృతక్రియావిభక్తులుగా నగపడుచున్నవి. తొలుదొల్త ధాతువులకు విభక్తిప్రత్యయములు లేవనియు సర్వనామపదములే తత్తదర్థానుసారముగ ననుప్రయోగింపఁబడియెడి వనియుఁ గాలక్రమమున నయ్యవి వర్ణలోపాదివికారములఁ బొంది విభక్తులుగా మాఱిన వనియు నూహింప నగును. అయినను ధాతురూపములు మాత్ర మనాదిసిద్ధములై స్వతంత్రములుగానే యున్నవి.

ఏభాషయందైనను పాండిత్యమునకు ధాతురూపపరిజ్ఞానము పరమసాధనముగా నున్నది. అనేకశబ్దము లుపసర్గసాహచర్యమునను బ్రకరణవశమునను భిన్నార్థద్యోతకము లైనను రూపసాదృశ్యముంబట్టి యేకధాతుజన్యము లని నిర్ణయించుచున్నాము. ప్రహారాహారసంహారవిహారపరిహారము లిట్టివి. ధాతురూపపరిజ్ఞానము లేనిభాషాజ్ఞానము నేత్రహీన మగుశరీరముం

బోలి నిరర్థక మగుచున్నది. పరిచిత మగుపరిమితధాతుకతిపయముతో నపరిమితము నావశ్యకము నగుపదజాలమును నిర్మించికొనుట వ్యవహారసౌకర్యమునుం గూర్చును. కావుననే ప్రాచీనపండితులు ధాతుమాలల రచించి యుండిరి. సంస్కృతమునకు ధాతుదశగణివలనఁ గలసౌకర్యము వర్ణింప నలవి కానిది గదా! కర్ణాటభాషకు సైతము ధాతుపాఠము గలదు. ఆంధ్రభాషకు లక్షణముల రచించినవారు ప్రాచీననవీను లనేకు లున్నను నీరీతిగా ధాతువుల నెల్ల నేకసూత్రమున గుదిగ్రుచ్చి లోకమున కర్పించినవారు సుగృహీతనామధేయు లగు శ్రీ పరవస్తు చిన్నయసూరిగారు మాత్రమే. శ్రీ సూరిగారిపై రక్షరాస్యు లగునాంధ్రు లెల్లరజిహ్వాగ్రములందును దాండవించుచునేయుండును. ప్రమాణమే కానిం డప్రమాణమే కానిండు బాలవ్యాకరణముం బోలెఁ బటుతర మగు నాంధ్రవ్యాకరణ మాంధ్రావనియం దింకొక్కటి కలదా? చిన్నపొత్తమే యైనను నీతిచంద్రికం బోలుప్రౌఢవచనకావ్యము వేఱొకటి లేదుగదా ? ఈరెండు గ్రంథములును శ్రీ సూరిగారి కీర్తిలతికకు శాఖాద్వయమై యాంధ్రదేశ కాయమానమున నలముకొని యనశ్వరజ్ఞానఫలము లందించుచున్న వనుట యతిశయోక్తి కానేరదు. శ్రీసూరిగారిజీవితచరిత్ర మిదివఱ కీపరిషత్పత్రికయందే ప్రకటింపఁబడినది. అచ్చుపడిన నీతిచంద్రికా బాలవ్యాకరణములు కాక యముద్రిత మగునొకగొప్ప తెలుఁగునిఘంటువు సూరిగారు రచించినది శ్రీపీఠికాపుర సంస్థానమునఁ గలదు. శబ్దరత్నాకరముకంటె నిది మిగులఁ బెద్దది. శబ్దరత్నాకరమున కిది మూలప్రాయ మైనదికూడను. శబ్దలక్షణసంగ్రహ మను నొకముద్రితాంధ్రవ్యాకరణము సూరిగారు రచించినట్లు ప్రకటింపఁబడియున్నది కాని యది వారిచే రచింపఁబడినది కాదని నేను లిఖితపరిషత్సభలో సిద్ధాంతీకరించియున్నాఁడను. ఇట్లుండ నిపు డీధాతుమాల యొకటి సూరిగారిపేరు మోసికొని లోకమున కవతరించినది. కావున దీనికలరూపించుక విమర్శింప వలసియున్నది.

శ్రీ సూరిగారు ధాతుమాల నొకదానిని రచించిన ట్లనేకు లెఱుంగరు. ఈగ్రంథమునం దెక్కడను సూరిగారిపేరు లేదు. శ్రీ సూరిగారిమతమునకు విరుద్ధ మగు ననేక విషయము లిందుఁ గలవు. అలాక్షణికత్వమును నిరసించువారిలో సూరిగా రగ్రగణ్యు లనుట నిర్వివాదముగదా ? అట్టిసూరిగారు గ్రామ్య రూపముల నుదాహరింతురా ? ఒక వేళ స్వష్టప్రతిపత్తికై గ్రామ్యపద

ములతో నర్థనిరూపణము గావించినఁ గావింపవచ్చును గాని ధాతువులకే గ్రామ్యరూపముల నుదాహరించుట వానియర్థమును సంస్కృతమున నాంధ్రమున ను దెల్పుటయును శ్రీసూరిగారివంటి యభినివిష్టు లాచరింతురా? "ధాత్వాదులకు ధాత్వాదు లనుప్రయుక్తంబు లై విలక్షణార్థాభిధాయకంబు లగు నయ్యవి శబ్దపల్లవంబులు నాఁబడును." అని సూత్రించి సూరిగారు వీఁగుదెంచు, చనుదెంచు, మేలుకొను, అందిమ్ము, చొత్తెంచు మొదలగురూపములను సాధించిరి. వీనియం దవయవద్వయము వేర్వేఱ స్వతంత్రప్రయోగము గలదియే. ఈగ్రంథమునందు అగపడు మొదలగురూపములను సమానధాతువులుగాఁ బేర్కొని అగపడులో అగకు వ్యస్తప్రయోగము లేదనుట సూరిగారిమతమునకు విరుద్ధముగాదా? సమానధాతుసంజ్ఞ సూరిగారిగ్రంథమునం దెక్కడ నగపడదు. సమానధాతువు లను సంజ్ఞాకరణమే దుష్టము. ప్రయోగారూఢము లగుదేశ్యధాతువులకు మాత్ర మర్థనిరూపణము రూపనిష్పత్తియుఁ గావించుట గ్రంథోద్దేశమయి యుండఁగా నిందు వ్యావహారికములఁగూడ నుదాహరించియుండుఁ గొన్నింటికి మాత్రము గ్రామ్యము లని "గ్రా" సంజ్ఞతో సూచనగా వింపఁబడినది. సూచనావిరహితము లయ్యు గ్రామ్యము లనేకములు గలవు. మఱియు ననేకవిధము లగుదోషము లీగ్రంథమునం దగపడుచున్నవి. వాని నీషన్మాత్రముగ నీక్రింద నుదాహరింతును.

అగపడు, అగుపడు- ఆమతించు, ఆమెతించు- ఎదగు, ఎదుగు- ఎదిర్చు, ఎదిఱ్చు, ఎదిఱించు, ఎదుర్కొను- ఓదార్చు, ఓదర్చు- తడవు,తడువు, తవుడు_ తవుడుకాడు, మొద లగురూపాంతరము లడుగడుగునఁ జూపఁబడినవి. కాని యిందలిరూపాంతరములును శకటరేఫసంయోగములును గ్రంథములం దెక్కడను గానరావు, కొన్ని వ్యవహారమందును మృగ్యములే. ఓటించు-ఓట్రించు; కతకు_కతుకు, కదకు-కదుకు, తవుడు-తవుడుకాడు, మట్టగించు, మద్దటిలు- మద్దటిలు, లోటు, లోదు అను రూపాంతరములే ఏదేశమం దేవి వ్యవహారసిద్ధములో నామెఱిఁగినంతవఱకుఁ దెలియరాలేదు.

అర్థనిర్ణయమునందు ననేకదోషము లున్నవి. ఆమెతించు_సత్కారపూర్వకముగాఁ బిలుచుట, విందుచేయుట యగునేమో! క్రుచ్ =కాంక్షించుట(చుట్టుకొనుట శ. ర) అవు మొదలగునవి పొడుచుట క్రుమ్ము కాని కుమ్ము కాదు. ధన్వునకు బాణము దూసిపాఱుట కాని పిడికిలినుండి జాఱుట కాదు. ఒకవేళ

పిడికిటనుండి విడుచుట యగునేమో? కరకు మొదలగు నాల్గురూపములకు భోజనసామాన్యమే యర్థమైనను శునకాస్వాదనమే యని నియమించుట సరి కాదు. రాహువు దోషమారోపించి దెల్పుటంట? వంచివేయుటకు కట్టివంచుట ప్రసిద్ధము. ద్రవపదార్థ మొలికించుట గ్రాహ్యము. ప్రకృతిప్రత్యయ నిరూపణమందును దోషము లగపడుచున్నవి. అదు-అఱచేతితోఁ గొట్టుట యనుచు వర్తమానార్థక ప్రత్యయము నని తెలుపుట తప్పుగాదా? ఔదుగఱములో ఔదుగఱ ధాతువంట, చు వర్తమానార్థక ప్రత్యయ మంట. ఇంతటి వైపరీత్య మెందైనఁ గలదా?

వ్రాఁతప్రతియందు ధాతువు, సంస్కృతార్థము, ఆంధ్రార్థము, వర్తమాన భూతభావి కాలిక ప్రత్యయములు, విశేషములు నని యేనువిభాగములు ప్రదర్శింపఁబడినను, ముద్రణమున ధాతుధాత్వర్థములు మాత్రమే ప్రకటింపఁబడినవి. అన్ని ధాతువులకు వర్తమానమున చువర్ణకమును భూతమున ఇత్-ఇన్ వర్ణకములును, భావిని ఎద్, ద్ వర్ణకములును దెలుపఁబడినవి. విశేషములందు సమానధాతువులు, శాస్త్రీయములు, అస్వతంత్రములు మొదలగువిషయములు పేర్కొనఁబడినవి. అన్నింటికిని జివర డము ప్రత్యయముతో నర్థము నిరూపింపఁబడినది.

వైయంశము లన్నింటి నాలోచించినచో బరిషత్తువారు ప్రకటించినది చిన్నయసూరికృతమేనా యనుసంశయము గలుగుట సహజము. చిన్నయసూరివంటి లాక్షణికశిరోమణి గ్రంథమం దిట్టిదోసఁగులు పొసంగునా యను శంక దుర్నివారమే యైనను గొంచె మాలోచింపఁదగును. శ్రీసూరిగారు ధాతుమాల నొకదానిని రచించి రనుటలో నెట్టిసంశయమును లేదు. చెన్నపురిప్రాచ్యలిఖితపుస్తకాగారమున నొకధాతుమాల చిన్నయసూరివిరచిత మగునది యుండెడిది. ఆపుస్తకము నెవ్వరో యపహరించినను దానివరుససంఖ్యయుఁ బేరును నిప్పటికిని గలదు. పరిషత్తునకు లభించినప్రతి శ్రీసూరిగారి స్వహస్తలిఖితము కాదు. వారి ప్రతికిఁ బుత్రికయో పౌత్త్రియో యింకనువ్యవహితసంతతియో తెలియదు. ప్రతులఁజూచి పుత్త్రికల వ్రాసికొన్నవారు తప్పుల దొరలించుట వింత కాదుగదా! శ్రీసూరిగారిగ్రంథములు చాల నీనడుమఁ బరిషత్తువారికి లభించినవి. వానినెల్లఁ జూచిన నీవిషయము సత్యమే యని తేలును. లోకములో వ్రాఁతతప్పులు పడుట నైజమే కాని ప్రక్షిప్తము లధికము

గాఁ దూఁటుట శ్రీసూరిగారి గ్రంథములకు సంభవించిన మహోపద్రవము. వారియందు గౌరవాతిశయమునఁ దమ రేమి సాధించితి మనుతలంపున మంచిచెడ్డలారయక యడ్డమైనగడ్డి నెల్ల గ్రంథమందుఁ జొప్పించుట శ్రీసూరిగారి గ్రంథములం దధికముగా నగపడును. అట్టిచీకాకులు లేకున్న నీధాతుమాల యెంతటిగౌరవము నొందెడిదో ? ఇదియే కాక శ్రీసూరిగారి గ్రంథము లముద్రితము లేవియైనను మనకు నిర్దుష్టముగ లభించుట దుష్కరమే. ఎట్లయినను నేను బ్రారంభమునఁ జెప్పియున్నంత యుపయోగ మిప్పటియీగ్రంథమునకు లేకున్నను దీని యవసరము గలదనియే నావిశ్వాసము. గ్రామ్యములో గ్రాంథికములో యగుధాతువుల నొక్కచోఁ జేర్చి వానియర్థము నిరూపించుట వ్యుత్పిత్సువుల కత్యంతోపకారకముగదా ? అందును గ్రామ్యరూపముల వలన భిన్నదేశవ్యవహారము సుగమ మగును. కావున నీధాతుమాలను బ్రకటించి యాంధ్రసాహిత్యపరిషత్తు మహోపకార మొనరించె ననుట కావంతయు సందేహము లేదు.

నరసన్నపేట, గంజాము.
20-1-1930

కట్టి సాంబమూర్తిశాస్త్రి.

ధాతుమాల

అ

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అక్కళించు	కుక్షినిమ్నీకరణే	*స కడుపుపల్లము చేయుట
అగలు	విదారణే	అ పగులుట
అగ్గించు	స్తుతౌ	స స్తుతియించుట
అంగలార్చు	దైన్యరోదనే	అ దైన్యముగా నేడ్చుట
అగపడు,అగుపడు	దర్శనవిషయే	అ దృశ్యమవుట
అగ్గపడు	అధీనతాప్రాప్తౌ	అ అధీనత్వమును బొందుట
అగ్గలించు	దుస్సహాధిక్యే	అ వెక్కసమవుట
అచ్చు	ఆధమర్ణ్యే	స అప్పుపడుట
	అన్యాయదానే చ	అ అన్యాయముగానిచ్చుట
అంటు	స్పర్శే	స తాఁకుట
	సంశ్లేషణే	అ రంగు మొదలైనది వస్త్రాదులనంటుట
	అభ్యంజనే	స అభ్యంగనము సేయుట
అటమటించు అటమరించు	వంచయిత్వాహరణే	స వంచించి హరించుట
† అటకాయించు అడ్డగించు	నిరోధనే	స నిరోధించుట
అడఁగు	నాశే	అ నశించుట
	వినయే చ	అ వినయము పొందుట
అడుగు	యాచనాయాం ప్రశ్నే చ	స యాచించుట,ప్రశ్న సేయుట
అడుగుకొను అడుక్కొను	సాంత్వనాయాం	స సాంత్వన సేయుట
	స్వార్థయాచనాయాం	తనకై యాచించుట
	స్వార్థప్రశ్నే చ	తనకై ప్రశ్న సేయుట
అడు	తలప్రహారే	స అరచేతఁ గొట్టుట
అడిచిపడు	అత్యార్ధత్యే	అ మిడిసిపడుట

* స సకర్మకము. అకర్మకము.   † గ్రామ్యము = మ్లేచ్ఛము.

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అడరు	ప్రకాశే	అ ప్రకాశించుట
అడరించు	ప్రయోగే	స ప్రయోగించుట
అడలు	ఉచ్చైరోదనే భయేచ	అ గట్టిగా నేడ్చుట భయపడుట
అడుగంటు	అధోగమనే అంధోవిదాహేచ	అ క్రిందికిఁబోవుట అన్నాదులడుగుమాఁడుట
అడ్డపడు	ప్రతిబంధే తిర్యక్పతనే దర్శనప్రతిబంధకతయాంతరావస్థానేచ	అ ప్రతిబంధకమవుట అడ్డముగాఁబడుట చూడవలసినవస్తు వగుపడకుండ నడుమనుండుట
అణఁగు, అణుగు	నాశే, వినయే అధోవసర్పణేచ	అ నశించుట, వినయమువొందుట, క్రుంగుట
అణవరించు	బుద్ధికరణేనపోషణే	స బుద్ధిచెప్పి పోషించుట
అతుకు	సంయోగే	అ కూడుట
అదుకు	సంయోజనేచ	స కూర్చుట
అద్దు	ఉందనే వస్త్రాదిరంజనేచ	స నీళ్లలోఁదడుపుట అద్దకము వేయుట
అందు	ప్రాప్తౌ విప్రకృష్టస్యస్పర్శయోగ్యతాయాంచ	స పొందుట అ చేతముట్టఁదగుట (దూలమందెనని)
అందుకొను	గ్రహణే విప్రకృష్టస్యస్పర్శనేచ	స గ్రహించుట చేతముట్టుకొనుట (దూలమందుకొను)
అందగించు	అలంకారే పరోక్తిసంయోగే అలంకరణేచ	అ అందమగుట అ ఒకనిమాటలోఁ గలసికొనుట స అందముచేయుట
అదుము	అధఃప్రాపణే	స క్రుంగఁజేయుట
అదరు, అదురు	కంపనే	అ కంపించుట
అదరిపడు	ఆకస్మికకంపనే	అ ఆకస్మికముగఁ గంపించుట
అదల్చు అదలించు అదిలించు	పశ్వాదినివారణే	స పశ్వాదులను దోలుట

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అద్రు	చలనే	అ చలించుట
అను	ఉక్తౌ	స చెప్పుట
అనుపించుకొను అనిపించుకొను	ఉక్తే	అ చెప్పఁబడుట
అనుకొను	స్వయ మనుసంధానే	స తనలోఁదాను దలఁచుట
అనఁగిపెనఁగు	సంవాసేన స్నేహంసంపాద్య కార్యేషుసహప్రవృత్తౌ	అ సహవాసముచేతస్నేహము సంపాదించుకొనియొకనితోఁగూడ బనులయందుఁబ్రవర్తించుట—అన్యోన్యప్రీతిగా నుండెననుట.
అనుచు, అనుపు అంపు, అంపించు	ప్రస్థాపనే ప్రేషణేచ	స పంపించుట
అప్పళించు	ఆస్ఫాలనే	స భుజములుమొదలైనవి చఱచుట
అప్పగించు	అర్పణే	స ఒకనివశముచేయుట
అబ్బు	లభ్యతాయాం	అ లభ్యమగుట
అమ్ము	విక్రయే	స విక్రయించుట
అమరు అమురు	శోభాయాం సిద్ధౌచ	అ శోభించుట సిద్ధించుట
అయిదుపదిచేయు	పరాగతౌ	అ వెనుకదీయుట
అరుగు	గతౌ	అ పోవుట
అరుగుదెంచు అరుదెంచు	ఆగమనే	అ వచ్చుట
అరయు	విచారణే మార్గణేచ	స విచారించుట వెదకుట
అరికట్టు	నిరోధనే	స నిరోధించుట
అఱు	నాశే హైన్యేచ	అ నశించుట తగ్గుట
అఱుగు	జీర్ణతాయాం, లోహాదీనాం ఘర్షణేన హైన్యేచ	అ జీర్ణించుట, లోహాదులు తోముట మొదలగువాని చేతఁ దగ్గిపోవుట

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అఱ, అఱు	ఉద్ఘోషే	అ ఉద్ఘోషించుట
అఱువు	గ్రహణాదిశక్యతాయాం, లభ్యతాయాంచ	అ పట్టుకొనుటకుశక్యమవుట చేతికఱువుట, దక్కుట
అఱువుకొను	ప్రాప్తస్యజీర్ణకరణే	స ప్రాప్తమైనదానిని జీర్ణము చేసికొనుట
అఱుము	ఆక్రమణే	స ఆక్రమించుట
అలుకు	గోమయాదిలేపనే	స పేడమొదలగువానిచే లేపనము సేయుట
అలుగు	రోషే	అ రోషముపొందుట
అలఁచు	పీడనే	స పీడించుట
అలఁదు	చర్చనే	స గంధము మొదలైనవి పూసికొనుట
అలందురు	దుఃఖే	అ దుఃఖపడుట
అలము	వ్యాప్తౌ	స వ్యాపించుట
అలయు, అలియు	శ్రాంతౌ	అ శ్రాంతుఁడగుట
అలరు	వికాసే, సంతోషేచ	అ వికసించుట–సంతోషించుట
అలవడు	అభ్యస్తే	అ అలవాటుపడుట
అల్లాడు, అల్లల్లాడు, అల్లనాడు	అనవలంబస్పందే	అ అవలంబనము లేక కదలుట
అళుకు	భయే	అ భయపడుట
అల్లు, అళ్లు	అన్యోన్యగ్రథనేన నిర్మాణే	స అల్లికగానిర్మించుట, చాఁప యల్లెను
	లతాదిప్రసరణేచ	అ తీఁగ మొదలైనది ప్రసరించుట
అవు	భవనే	అ అవుట
అవయు, అవియు	రూపపరామర్శే	అ రూపుచెడిపోవుట
అవుడుగఱ	కోపేనోష్ఠదంశనే	అ కోపముచేతఁ బెదవులు కఱచికొనుట

ఆ

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఆఁకొను	క్షుధితే	అ ఆఁకలిగొనుట
ఆఁగు	అనాశావస్థానే	అ నశింపక నిలుచుట
	అనాశావస్థాపనేచ	స నశింపకుండ నిలుపుట
ఆఁచు	అనాశావస్థాపనే	స నశింపకుండ నిలుపుట
ఆటు	కార్యభరసక్షమతాయాం	అ పనికిఁదాళుట (ఈకత్తి యుద్ధమున కాటెను)
	పర్యాప్తౌచ	చాలుట (ఈయన్నమంద ఱకు నాటెను)
ఆడు	కృత్తే	అ కృత్తము చేయుట
	భాషణాదౌచ	స మాటాడుట, మాటచెప్పుట, తానమాడుట, తానము సేయుట
ఆను	పానే	స త్రాగుట
	ఉపధానేచ	చేరుకొనుట
ఆనుకొను	ఉపధానే	స చేరుకొనుట
ఆదమఱ	జ్ఞప్తిభ్రంశే	అ జ్ఞప్తిదప్పుట
ఆఁపు	అనాశావస్థాపనే	స నశింపకుండ నిలుపుట
ఆపోవు	తృప్తౌ	అ తృప్తియౌట
ఆమతించు } ఆమెతించు }	సత్కృత్యాహ్వానే	స సత్కారపూర్వకముగాఁ బిలుచుట
ఆరగించు	భోజనే	స భుజియించుట
ఆరయు	పరిశీలనే	స పరిశీలించుట
	ఆర్తివారణేచ	ఆర్తివారించుట
ఆరాయు	పరిశీలనే	స పరిశీలించుట
ఆరు	పూర్తౌ	అ నిండుట
ఆరితేఱు	సమర్థీభవనే	అ సమర్థుండౌట
ఆఱు	నిర్జలీభావే	అ నిర్జలమౌట, ఎండెననుట
	ఊష్మశాంతౌ	వేఁడిశమించినచౌట
	దీపాదీనాం నాశేచ	దీపాదులు నశించుట

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అఱ్చు	ఉద్ఘోషే దీపాదినిర్వాపణేచ	స ఉద్ఘోషించుట దీపాదులు చల్లార్చుట
అఱ్పు	దీపాదినిర్వాపణే	స దీపాదులు చల్లార్పుట
అలకించు ఆలించు	సావధానశ్రవణే	స సావధానముగా వినుట
ఆవులించు ఆవలించు	జృంభణే	అ ఆవులింత విడుచుట
ఆవటిల్లు ఆవటించు	భూతాదీనా మావేశే	అ భూతాదులావహించుట

ఇ

ఇంకు	నిర్జలీభావే	అ నిర్జలమగుట
ఇగ్గు	ఆకర్షణే	స ఈడ్చుట
ఇగ్గులాడు	అన్యోన్యాకర్షణే	అ అన్యోన్యమీడ్చికొనుట
ఇగురు	నిర్జలీభావే	అ నిర్జలమగుట
ఇగుర్చు	పల్లవోద్భేదే	అ చిగిరించుట
ఇగిలించు	దంతాన్ ప్రదర్శ్యావస్థానే అశ్వఘోషేచ	అ పండ్లు తెఱచికొనియుండుట గుఱ్ఱము శబ్దించుట
ఇచ్	దానే	స దానముచేయుట
ఇచ్చగించు	సమ్మతౌ	స సమ్మతించుట
ఇడు	దానే, నిధానేచ	స ఇచ్చు, ఉంచు మొ॥
ఇడియు	విశ్లేషే	అ విరియుట
ఇనుకు	నిర్జలీభావే	అ నిర్జలమౌట
ఇందు		అ భక్షింపఁబడిన యన్నాదులు దక్కుట
ఇనుమడించు ఇబ్బడించు ఇమ్మడించు	ద్విగుణీభావే ద్విగుణీకరణేచ	అ ద్విగుణమగుట స ద్విగుణము సేయుట
ఇముడు	సంకుచితస్థలేపర్యాప్త్యా వస్థానే	అ సంకుచితస్థలంబునఁ జాలియుండుట

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఇమురు	జలశోషణే	అ జలము శోషించుట
ఇయ్యకొను	అంగీకారే	స అంగీకరించు
ఇరవొందు	శోభాయాం	అ శోభించుట
ఇఱియు	దృఢసంశ్లేషణే చూర్ణీభావేచ	అ కదియుట చూర్ణమగుట
ఇటుకు	అంతరాసంకుచితావస్థానే	అ నడుమ సంకుచితముగా నుండుట
ఇలకఱ	దంతదృఢబంధే	అ దంతములు గట్టిగా బిగఁ బట్టుట

ఈ

ఈఁకు	నిర్జలీభావే	అ నిర్జలమగుట
ఈఁగు	వ్యపనాశనే	స పోఁగొట్టుట
ఈచుకపోవు ఈచుకొనిపోవు	పశ్వాదిగర్భపాతే	అ ఆవులు మొదలైనవి గర్భపాతము నొందుట
ఈడు, ఈడ్చు	కర్షణే	స లాగుట
ఈడేరు	సాఫల్యే ప్రథమరజఃప్రాదుర్భావేచ	అ సఫలమవుట కన్యరజస్వలయౌట
ఈడఁబోవు	పరాగతౌ	అ వెనుకదీయుట
ఈడగిలపడు	గంతుమశక్తౌ	అ నడువనశక్తుండౌట
ఈఁతకొట్టు ఈఁదు ఈఁదులాడు	బాహుప్లవనే	అ నీళ్లలో బాహువులచేతఁ దేలుట
ఈను	తిరశ్చాంప్రసవే సస్యఫలనిష్పత్తౌ	స ఆవుమొదలైనవి ప్రసవించుట పైరు వెన్నువిడుచుట
ఈరు, ఈర్చు	కేశలిక్షాపసారణే	స తలవెండ్రుకలలో ఈళ్లు పోవునట్లు చేయుట
ఈలుఁగు	మృతౌ	అ చచ్చుట
ఈలకఱ	దంతదృఢబంధే	అ దంతములు గట్టిగా బిగఁ బట్టుట

ఉ

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఉంకించు	ఉద్యమే	అ ఉద్యుక్తుఁడౌట
ఉగ్గడించు	అతివాదే	అ మిక్కిలి వాదించుట
ఉగ్గళించు	వాదారంభేచ	వాదమునకారంభించుట
ఉచ్	అంతఃప్రవేశే	స లోపలికిఁ దూఱుట
ఉంచు	నిధానే	స పెట్టుట
ఉజ్జగించు	త్యాగే	స త్యజియించుట
ఉటంకించు	సారాంశగ్రహణే	స సారాంశగ్రహణము సేయు
ఉటకాడించు, ఉడకాడించు, ఉడుకాడించు	ప్రహాసాయ బాధనే	స నవ్వుటకై యొకని బాధ పెట్టుట
ఉడాయించు	క్షణమాత్రేణాపహరణే	స క్షణమాత్రములో నపహరించుట (ప్రాకృతతద్భవము)
ఉండు	నివాసే	అ నివసించుట
ఉడుకు	క్వాథే	అ పక్వమవుట
ఉడికిలు	పరిహాసజే రోషేచ	అపహాసముచేత రోషయుక్తుఁడౌట
ఉడుగు	కార్యవిరమణే	స పనిచాలించుట
	కార్శ్యేచ	కృశించుట
ఉడ్డుగుడు	శ్వాసపారవశ్యే	అ ఊపిరి త్రిప్పకో లేక పోవుట
ఉడిపోవు	నిస్సారీభవనే	అ నిస్సారమౌట
ఉతుకు, ఉదుకు	వస్త్రాదిక్షాళనే	స వస్త్రాదులు క్షాళనము సేయుట
ఉదిరిపడు	ఆకస్మికవల్గనే	అ ఉలికిపడుట
ఉదిలపడు, ఉదిలగొను	చింతాయాం	అ చింతనొందుట
ఉనుచు	నిధానే	స పెట్టుట
ఉప్పు	పిష్టవ్రీహ్యాదిక్వథనే	స పిండి, వడ్లు మొదలైనవి ఉడుకఁబెట్టుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఉప్పొంగు	అ	ఉద్వేల్లనే	పైకిఁబొంగుట
ఉప్పతిలు / ఉప్పతిల్లు	అ	ఉద్భవే	ఉద్భవించుట
ఉప్పతించు	స	ఉత్పాతానుధ్యానే	ఉత్పాతమనియెంచుట అనఁగాఆశ్చర్యమనియెంచెననుట.
ఉబ్బు / ఉబుకు	అ	పీనతాయాం	బలియుట,
		సంతోషేచ.	సంతోషించుట
ఉబ్బరించు	అ	ఉచ్ఛూనతాయాం	ఉబ్బుగానౌట
	స	ఉచ్ఛూనీకరణేచ	ఉబ్బుగాఁజేయుట
ఉముచు / ఉమియు	స	నిష్ఠీవనే	ఉమ్మివేయుట
ఉమ్మగిలు	అ	ఊష్మణాపాకే	ఆవిరిచేతఁబక్వమౌట
ఉమ్మదించు	అ	నివాతోష్మణి	గాలిలేనందున ఉక్కగానుండుట
ఉరడించు	అ	విజృంభణే	విజృంభించుట
ఉరియు	అ	విస్రంసే	విడిపోవుట
ఉరలు	అ	విస్రంసే	విడిపోవుట
		పతనేచ	పడిపోవుట
ఉరళించు	అ	శోభాయాం	శోభించుట
ఉరుము	స	సకోపదర్శనే	కోపముగాఁజూచుట
		హుంకారేచ	హుంకారముసేయుట
ఉరియాడు	అ	కంపనే	కంపించుట
ఉఱు	అ	అర్హత్వే	అర్హమవుట
	అ	హైన్యే	తగ్గిపోవుట
	స	బహూకరణేచ	గొప్పగాఁజూచుట
ఉఱుకు	అ	ధావనే	పరుగెత్తుట
	అ	ఊర్ధ్వభాగాత్పతనేచ	మీఁదినుండి దుముకుట
ఉఱియు	అ	వర్షజలస్రావే	వాననీళ్లు స్రవించుట
ఉఱుము	అ	మేఘగర్జితే	మేఘముగర్జించుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఉబ్బులూఁగు, ఉబ్బూఁత, లూఁగు	అ	డోలనాతిశయే	మిక్కిలి యూఁగుట
		కార్యోత్సాహే చ	పనియందు మిక్కిలి ఉత్సాహయుక్తుఁడౌట
ఉలుకు, ఉలికిపడు	అ	ఆకస్మికవల్గనే	ఆకస్మికముగా నదిరిపడుట
ఉవ్విళ్ళూరు	అ	గృధ్నుతాయాం	మిక్కిలి మనసుపడుట
ఉసుకు	స	వస్త్రక్షాళనే	వస్త్రక్షాళనము చేయుట
ఉసికొలుపు	స	శునాంప్రేరణాయాం	కుక్కలఁ బ్రేరేపించుట
ఉసూరను, ఉసురను, ఉస్సురను, ఉస్సను	అ	నిర్వేదే	విసుకుట

ఊ

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఊకొను, ఊకొట్టు	స	శ్రవణే	వినుట
ఊకించు	స	చాలనే	కదలించుట
ఊఁగు, ఊఁగులాడు	అ	డోలనే	ముందటికి వెనుకకుఁ గదలుట
ఊఁచు, ఊఁచిపోవు	అ	రోగేణ కేశభ్రంశే	తల రోగముచే వెండ్రుకలు లేనిదగుట
ఊఁచు	స	డోలాచాలనే	ఉయ్యెలనూఁగఁజేయుట
		నిష్ఠీవనే చ	ఉమియుట
ఊటు	స	పశ్వాదీనాం నిశ్శేషపానే	పశ్వాదులు నిశ్శేషముగాఁ ద్రాగిపోవుట
ఊడు	అ	పలాయనే	పలాయితుఁడౌట
		విస్రంసే చ	విడిపోవుట
ఊడు, ఊడ్చు	స	అంకురారోపణే	మొలకలు నాటుట
		ధూళినిర్హారే	దుమ్ముత్రోసివేయుట
		విస్రంసనే	వదిలించుట
		భూషణావమోచనే	సొమ్ములుతీసివేయుట

ధాతుమాల.

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఊఁదు	స	ఆధ్మానే	శంఖాదులుపూరించుట
	స	అవష్టంభే	ఆనుకొనుట
	అ	ఉచ్ఛూనతాయాంచ	లావౌట
ఊను	స	అవలంబే	అవలంబించుట
ఊయు	స	నిష్ఠీవనే	ఉమ్మివేయుట
ఊర్చు	అ	శ్వాసే	నిట్టూర్పువిడుచుట
ఊరార్చు	స	అనునయే	అనునయించుట
ఊరడిలు ఊరడు ఊరడిల్లు	అ	ఆశ్వాసే	తెప్పిఱిల్లుట
ఊరడించుకొను ఊరటించుకొను	అ	స్వయమాశ్వాసే	తెప్పఱిల్లుకొనుట
ఊఱటిలు ఊఱటిల్లు ఊఱడిల్లు ఊఱడిలు ఊఱడు	అ	శాంతౌ	శాంతిపొందుట
ఊఱు	అ	జలోత్పత్తౌ	నీళ్ళుపుట్టుట
	అ	కందోత్పత్తౌ	గడ్డపుట్టుట
	అ	దేహపీనతాయాం	దేహములావౌట
	అ	లవణాదిసంస్కారేచ	ఉప్పుమొదలైవానిలో నూఱుట

ఎ

ఎక్కు	స	ఆరోహణే	ఆరోహించుట
ఎక్కుపెట్టు	స	ధనుషిగుణారోపణే	వింటనల్లె మోపెట్టుట
ఎక్కిరించు	స	అనుకృత్యాపహాసే	అనుకరించిపరిహాసముచేయుట
ఎగియు ఎగురు	అ	ఉత్పతనే	పయికిఁబోవుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఎగిసిపడు ఎగిరిపడు	అ	అత్యూర్ధ్వపతనే	మిట్టిపడుట
ఎగఁజేపు ఎగఁదన్ను	స	దుగ్ధానావిష్కరణే	ఆవు పాలు పైకిఁజేపుట
ఎగవేయు	స	కర్తవ్యకర్మాకరణే	చేయవలసినపని చేయకపోవుట
		ఊర్ధ్వక్షేపే చ	పయిగా వేయుట
ఎగు	స	బాణప్రయోగే	బాణము ప్రయోగించుట
ఎంచు	స	గణనాయాం	లెక్కపెట్టుట
		అనుధ్యానే చ	తలఁచుట
ఎచ్చ్	అ	ఆధిక్యే	అధికమౌట
	స	అతిక్రమణే చ	అతిక్రమించుట
ఎచ్చరించు	స	జ్ఞాపనే	జ్ఞాపకము సేయుట
ఎండు	అ	శుష్కీభావే	శుష్కమౌట
ఎడయు ఎడవాయు	స	వినాభావే	విడిచియుండుట
ఎడలు	అ	గతౌ	పోవుట
ఎడదెగు	అ	విచ్ఛేదే	విచ్ఛిన్నమౌట
ఎత్తు	స	ఉన్నయనే	పయికిఁదీయుట
		ఉత్తంభనే	పయిగాఁబట్టుకొనుట
		గ్రహణే	గ్రహించుట
		ఆరంభే	ఆరంభించుట
ఎత్తుకొను	స	గ్రహణే	గ్రహించుట
		ఆరంభే	ఆరంభించుట
		స్వస్మిన్నారోపణే చ	తనయందెక్కించుకొనుట
ఎత్తుపడు	అ	అశక్తౌ	అశక్తుఁడౌట
ఎత్తిపొడు	స	సోల్లుంఠనే	చేసినతప్పులు దెప్పిపెట్టుట
ఎదుగు ఎసుగు	అ	వృద్ధౌ	వృద్ధినొందుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము
ఎదిర్చు ఎదిఱ్చు ఎదిరించు ఎదిఱించు ఎదుర్కొను ఎదుఱ్కొను ఎదురు	స	ప్రత్యవస్థానే	ఎదురుగా నిలిచి జగడమునకుఁ బూనుట
		పర్యనుయోగే	అడిగినవానిమరలి యడుగుట
		ప్రత్యుద్గమనేచ	ఎదురుగాఁబోవుట
ఎన్ను	స	గణనాయాం	లెక్కపెట్టుట
ఎనయు	అ	సంయోగే	కలియుట
ఎనచు ఎనపు	స	పక్వశాకాదీనాందర్వ్యాదినామర్దనే	పక్వమయిన కూర మొదలయిన దాని గరిటె మొదలైన దానితో మర్దించుట
ఎరియు	అ	దాహే	దగ్ధమౌట
ఎఱగు	స	నమస్కారే	నమస్కరించుట
ఎఱుఁగు	స	జ్ఞానే	తెలిసికొనుట
ఎలయించు	స	దానే	ఇచ్చుట
		సంతోషణేచ	సంతోషింపఁజేయుట
ఎలుఁగిచ్చు	అ	ధ్వానే	ధ్వనిచేయుట
ఎసఁగు ఎసలారు	అ	శోభాయాం	శోభించుట

ఏ

ఏకు	స	తూలాదిప్రచయకరణే	దూదిమొదలైనదాని విడఁదీయుట
		దోషప్రఖ్యాపనేచ	అందఱియొద్దను దూషించుట
ఏకారు	అ	అనవలంబభ్రమణే	అవలంబము లేక తిరుగుట
	స	దైన్యయాచనేచ	దైన్యముగ యాచించుట
ఏగు	అ	గతౌ	పోవుట
ఏఁగుదెంచు	అ	ఆగమనే	వచ్చుట
ఏచు	స	పీడనే	పీడించుట
ఏటువడు	అ	తాడితత్వే	కొట్టఁబడుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఏడు, ఏడ్చు	అ	రోదనే	రోదనముసేయుట
ఏతెంచు	అ	ఆగమనే	వచ్చుట
ఏను	స	రక్షణే	రక్షించుట
ఏమఱు, ఏమాఱు	అ	ప్రమాదే	ప్రమాదము పొందుట
ఏయు	స	క్షేపణాదౌ	వేయుట
ఏర్చు	స	దాహనే	దహించుట
ఏర్పడు, ఏరుపడు	అ	నిష్కర్షే	నిష్కృష్టమగుట
ఏఱు, ఏఱ్చు	స	కణశోన్వేషణే	ఒక్కొక్కటిగా వెతకుట
ఏలు	స	పాలనే	పాలించుట
ఏవగించు	స	అసహనే	అసహ్యపడుట

ఒ

ఒక్కాణించు	స	ఆఖ్యానే	చెప్పుట
ఒగ్గు	అ	ఉద్యమే	ఉద్యుక్తుఁడగుట
ఒగర్చు	అ	కషాయీభవనే	ఒగరువేయుట
ఒంగు	అ	నతౌ	నమ్రమగుట
ఒంటు	అ	దేహానుకూల్యే	దేహమున కనుకూలమగుట
ఒట్టు	అ	నిర్జలీభావే	నిర్జలమగుట
ఒడ్డు	స	పణక్షేపే	పందెము పెట్టుట
		ఉద్యమే చ	పూనుట
ఒడుకు	స	తంతునిర్మాణే	దారములు నిర్మించుట
ఒడుచు	స	పరాభావనే	ఓడించుట
ఒడియు	స	హఠాద్గ్రహణే	బలాత్కారముగాఁ బట్టుకొనుట
ఒడిగట్టు	అ	అవశ్యచికీర్షాయాం	అవశ్యముగాఁ జేయవలయు నని సిద్ధమగుట
ఒడఁబడు	స	సమ్మతౌ	సమ్మతించుట
ఒడిసివేయు	స	ప్రసభక్షేపే	విసరివేయుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఒడివేయు	స	ప్రతివేష్టనే	మెలివేయుట
ఒత్తు	స	వ్యూహనే	ఆవలికిఁద్రోయుట
	స	శంఖాదిధ్మానే	శంఖాదులూఁదుట
	స	నిష్పీడనే	పిసుకుట
	అ	అపసరణే-(దాక్షిణాత్యానాం) క్రముకఖండనాదౌచ	ఆవలికి జరుగుట వక్కలు ఖండించుట
ఒత్తిలు ఒత్తిగిలు ఒత్తికిలు	అ	ఏకపార్శ్వపరివర్తనే	ఒక్కప్రక్కగాఁ బొర్లుట
ఒందు	స	ప్రాప్తౌ	పొందుట
ఒదుగు	అ	అంగసంకోచావస్థానే కార్యోపయోగేచ	దేహము సంకుచించుకొనియుండుట పనికుపయోగించుట
ఒదవు ఒదువు	అ	వ్యాప్తౌ కార్యోపయోగేచ	వ్యాపించుట పని కుపయోగించు
ఒదర్చు	స	ఉద్ఘాటనే	పెళ్ళగించుట
ఒసరు	అ	శోభాయాం సంభవేచ	శోభించుట సంభవించుట
ఒనర్చు ఒనరుచు ఒనరించు	స	కరణే	చేయుట
ఒనఁగూడు	అ	సంఘటనాయాం	సంఘటిల్లుట
ఒప్పు	అ	శోభాయాం సమ్మతౌచ	శోభించుట సమ్మతించుట
ఒప్పించు	స	సమ్మతికరణే అర్పణేచ	సమ్మతింపఁజేయుట అప్పగించుట
ఒప్పగించు	స	అర్పణే	అప్పగించుట
ఒమ్ము	అ	అనుకూల్యే	అనుకూలమౌట
ఒరుము	అ	సంయోగే	కలియుట
ఒరగు ఒరుగు	అ	పతనే ఏకతోవినమనేచ	పడుట ఒకప్రక్కగా ఒంగుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఒరయు		ప్రాప్తౌ	పొందుట
ఒరియు	స	ఘర్షణే	ఒరసికొనుట
ఒఱయు		శాణోల్లేఖనేచ	సానపెట్టుట
ఒఱియు			
ఒఱగు	అ	పతనే	పడుట
ఒఱుగు		ఏకతోవినమే	ఒకప్రక్కగా ఒఁగుట
		నమస్కారేచ	నమస్కరించుట
ఒరలు	అ	విలాపే	విలపించుట
ఒర్లు		బహుజల్పనేచ	తఱచు మాటలాడుట
ఒలుకు	అ	స్కందనే	చిందుట
ఒలు	స	తుషాద్యపనయనే	పైపొట్టు తొఁబక మొదలైనది తీసివేయుట
ఒలయు	అ	శోభాయాం	శోభించుట
ఒల్లఁబోవు	అ	ముఖవైవర్ణ్యే	వివర్ణముఖుఁడౌట

ఓ

ఓకిరించు	అ	వమనోద్యమనే	కక్క నుద్యుక్తుఁడౌట
ఓకిలించు			
ఓటించు	స	అన్యాయేనజయే	అన్యాయముగా జయించుట
ఓట్రించు			
ఓటాఱు	అ	భిన్నతాయాం	భిన్నమౌట
ఓటుపడు	అ	నిశ్చేష్టతాయాం	నిశ్చేష్టుఁడౌట
ఓడు	అ	పరాజయే	పరాజితుఁడౌట
		భయే	భయపడుట
		జలస్రావేచ	నీళ్లుకాఱుట
ఓడించు	స	జయే	జయించుట
ఓడఁగొట్టు			
ఓదార్చు	స	అనునయే	అనునయించుట
ఓదర్చు			
ఓపు	అ	శక్తౌ	శక్తుఁడౌట
ఓము	స	రక్షణే	రక్షించుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఓరసిలు ఓరసిల్లు ఓరసించు	అ	ఏకపార్శ్వగమనే	ఒక ప్రక్కకుఁ బోవుట
ఓరు ఓర్చు	స	సహనే జయేచ	సహించుట జయించుట
ఓలలాడు	అ	జలక్రీడాయాం	జలక్రీడలాడుట
ఓసరిలు	అ	ఏకపార్శ్వగమనే	ఒక ప్రక్కకుఁబోవుట
ఓసరించు	స	ఏకత్రోనోదనే	ఒక ప్రక్కకుఁద్రోయుట
ఓహటించు	అ	పరాగతౌ	వెనుకదీయుట
ఔడుగఱు	అ	కోపేనోష్ఠదంశనే	కోపముచేతఁ బెదవులు గొఱికికొనుట

క

కక్కు	స	వమనే	వమనము సేయుట
కచ్	స	అశువ్యాపారే	సొగటాలు మొదలైనవినడుపుట
క్రచ్	స	కాంక్షాయాం	కాంక్షించుట
కట్టు	స	బంధే	బంధించుట
	అ	గవాదీనాంగర్భధారణేచ	ఆవులు మొదలైనవిఁజూలాలౌట
	అ	తిరశ్చామవశకునేచ	తిర్యగ్జాతులవశకునమౌట
కటకటంబడు కటకటాపడు	అ	సంతాపే	సంతాపపడుట
కడుగు	స	ప్రక్షాళనే	ప్రక్షాళనము సేయుట
కడతేరు	అ	పారగమనే	తుదముట్టుట
కడలుకొను	స	ఆక్రమణే	ఆక్రమించుట
కడుగొను కడఁగు కణఁగు	అ	ఉద్రేకే	ఉద్రేకించుట
కత్తరించు	స	కర్తనే	కత్తెరతోఁ ఛేదించుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
కతకు కతుకు కదకు కదుకు	స	శునఆస్వాదే	కుక్కయాస్వాదించుట
కదుము	స	నోదనే	అవతలఁద్రోయుట
కదుముకొను	స	స్థలాక్రమణే	స్థలమాక్రమించుట
కదియు	అ	సన్నిధానే	సమీపించుట
	స.	ప్రాప్తౌచ	పొందుట
కదలు కదులు	అ	చలనే	చలించుట
కదించు	స	స్వర్ణరజతశలాకాప్రసారణే	బంగారుగాని, వెండిగానిసాఁగఁదీయుట
కందు	అ	ఊష్మణావర్ణాంతరప్రాప్తౌ	వేఁడిచేతమాఱురూపౌట
కనలు	అ	కోపే	కోపించుట
		ఊష్మణావర్ణాంతరప్రాప్తౌచ	వేఁడిచేతమాఱురూపౌట
కను	స	దర్శనే.	చూచుట
		మానుషాదీనాం ప్రసవేచ	మనుష్యాదులుప్రసవించుట
కనుపించు	అ	దర్శనవిషయతాయాం	అగపడుట
	స	ప్రదర్శనే	చూపుట
	స	ప్రసవకరణేచ	ప్రసవింపఁజేయుట
కనుఁగొను	స	దర్శనే	చూచుట
కనుక్కొను	స	ప్రయాసదర్శనే	ప్రయాసముచేతఁజూచుట
		ప్రసవేచ	ప్రసవించుకొనుట
కనుపెట్టు కనిపెట్టు	స	ప్రతీక్షాయాం	ప్రతీక్షించుట
	స	దర్శనావస్థానేచ	చూచుచునుండుట
కనుపడు కనుపట్టు కనుబ్రాము	అ	దర్శనవిషయే	అగపడుట
కప్పు కనుమొఱగు	స	ఆచ్ఛాదనే	ఆచ్ఛాదించుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
కమ్ము	స	తిరోధానే	తిరోధానముచేయుట
కముచు	స	గిళనే	మ్రింగుట
కమ్మిదీయు	అ	స్వర్ణరజతయోర్లతాకరణే	బంగారుగాని వెండిగాని కమ్మిగాఁదీయుట
		పలాయనేచ	పరుగెత్తుట
క్రమ్మఱు	అ	పర్యావర్తనే	మళ్లుట
కమరు కమలు కములు	అ	ఊష్మణావర్ణాంతరప్రాప్తౌ	వేడిచేత మాఱురూపౌట
కరఁగు	అ	ద్రవనిష్పత్తౌ	ద్రవించుట
కరుగు గ్రా	స	ద్రవనిష్పాదనేచ	ద్రవింపఁజేయుట
కఱ, కఱు	స	దంశనే	కొఱుకుట
కఱచు	స	అభ్యాసే	అభ్యసించుట
కలఁగు కలతపడు కలకపాఱు కలఁగుడువడు	అ	కాలుష్యే	కలుషమౌట
కలుగు	అ	లాభే	లభించుట
		ఉత్పత్తౌ	పుట్టుట
		కాలుష్యేచ గ్రా	కలుషమౌట
కలియు	స	ప్రాప్తౌ	పొందుట
	అ	సంయోగేచ	కూడుట
కలుపు	స	సంయోజనే	కూర్చుట
		కలుషీకరణేచ గ్రా	కలుషముగఁజేయుట
కలువరించు కలవరించు	అ	స్వప్నభాషణే	స్వప్నములోమాటలాడుట
కలగను	అ	స్వప్నప్రాప్తౌ	స్వప్నమొందుట
కవియు	అ	అభిముఖకలహోద్యోగే	అభిముఖముగాఁ గలహమున కుద్యుక్తుఁడౌట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
కసురు, కసరు	స	ఉపాలంభే	తిట్టుట
కసుగందు	అ	పుష్పాదీనామీషత్ మ్లానౌ	పుష్పాదులు కొంచెముగా వాడిపోవుట
కాఁగు	అ	తప్తతాయాం	తప్తమౌట
కాంచు	స	దర్శనే	చూచుట
కాచు	స	ఫలనిష్పత్తౌ	ఫలించుట
	స	ప్రతీక్షాయాం	ప్రతీక్షించుట
	స	గవాదిపాలనే	ఆవులు మొదలైనవానిని బాలించుట
	అ	జ్యోత్స్నాతపయోః ప్రకాశేచ	వెన్నెలగాని, యెండగాని ప్రకాశించుట
కా	స	అపరాధసహనే	అపరాధము సహించుట
		ప్రజాపాలనేచ	ప్రజలఁ బాలించుట
కాఁచు	స	తప్తకరణే	తప్తముసేయుట
కాచుకొను	స	ప్రతీక్షాయాం	ప్రతీక్షించుట
		అగ్న్యాతపసేవాయాంచ	నిప్పునుగాని యెండనుగాని సేవించుట
కాదుపడు	అ	స్మృతిభ్రంశే	స్మృతితప్పుట
కాన్పించు, కానిపించు, కానుపించు }	అ	దర్శనవిషయే	అగపడుట
	స	ప్రదర్శనే	చూపుట
	స	ప్రసవకరణేచ	ప్రసవింపఁజేయుట
కాపాడు	స	రక్షణే	రక్షించుట
కాయు	స	ఫలనే	ఫలించుట
	స	పశ్వాదిపాలనే	ఆవులు మొదలైనవానిని బాలించుట
	అ	జ్యోత్స్నాతపయోః ప్రకాశేచ	వెన్నెలగాని యెండగాని ప్రకాశించుట
కారు	అ	స్రావే	స్రవించుట
		శ్లేష్మోద్గ్రాహకంఠఖాత్కారే	శ్లేష్మమును బయటికిఁదీయుటకై కంఠమునఖాత్కారము చేయుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
కాఱించు	స	పీడనే	పీడించుట
కార్కొను కారుకొను	స	కృష్ణతయావరణే	నల్లఁగాఁగ్రమ్ముకొనుట
కాలు	అ	దాహే	దగ్ధమౌట
క్రాలు	అ	ప్రకాశే	ప్రకాశించుట
కాల్ద్రొక్కు	స	వివాహే	వివాహమౌట
కావించు	స	కరణే, కారణేచేత్యేకే	చేయుట, చేయించుట
కావరించు	అ	మదే	మదించుట
క్రిక్కిఱియు	అ	అతిసమ్మర్దే	మిక్కిలికదియుట
కికురించు	స	లాలనే	లాలనసేయుట
కిట్టు	స	అనుకూల్యే సన్నిధానేచ	అనుకూలించుట సమీపించుట
కినియు	అ	కోపే	కోపించుట
కిఱుపు	స	నేత్రసంజ్ఞాయాం	నేత్రముసంజ్ఞగాఁగదలించుట
కిలారించు కిలకిలారించు కిలాఱ్చు	అ	కోలాహలకరణే-గ్రా-	కోలాహలధ్వ సేయుట
కీడ్వడు కీడుపడు	అ	కష్టప్రాప్తౌ	కష్టమునొందుట
కుక్కు	స	ప్రహారే నోదనేచ	ప్రహరించుట త్రోయుట
క్రుంగు, కుంగు	అ	భారాదినాబుధ్నాధో గమనే	భారాదులచేత మొదలు క్రిందికిఁ బోవుట-దిగఁబడెననుట
క్రుచ్	స	శలాకాదీనా మంతఃప్రవేశనే	కడ్డి మొదలగునవి లోపలికిఁ దూఱ్చుట
క్రుంచు, కుంచు	స	హీనకరణే ఆకుంచనే అధఃప్రాపణేచ	తక్కువచేయుట ఆకుంచనము చేయుట క్రిందికిఁ బొందించుట
కుట్టు	స	సీవనే వేధే దంశనేచ, (పిపీలికాదీనాం)	బట్టకుట్టుట చెవులు కుట్టుట చీమకుట్టుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము
కుంటు	అ	విషమగమనే	కుంటుగా నడుచుట
కుడు	స	భక్షణే	భక్షించుట
		స్నాతౌచ	చప్పరించుట, (చన్ను గుడిచెనని
కుతిలపెట్టు	స	బాధనే	బాధపెట్టుట
కుందు	అ	మనోదుఃఖే	మనస్సున దుఃఖపడుట
		మృతౌచ	చచ్చుట
కుందుకొను	అ	స్వయమంతర్దుఃఖే	తనలోఁదాను దుఃఖించుట
కుదురు	అ	సంభవే	సంభవించుట
		సమ్యగ్భావేచ	లెస్సయౌట
కుదియు	అ	హ్రాసే	హ్రస్వమగుట
కుదించు } కుదియించు }	స	హ్రాసకరణే	తగ్గించుట
		చాలనవిశేషేచ	సెనగలు మొదలైనవానిని గుదిలించుట
కుదియవేయు	స	ఉద్ధృత్యపాతనే- దార్వాదీనాం	ఎత్తి క్రిందవేయుట
		పరితఃప్యసంయోజనేచ	కాష్ఠాదులు మొనకొట్టివేసి కూర్చుట
కుదిలించు	స	పురఃపశ్చాచ్చచాలనే	ముందటికి వెనుకకుఁ గదలించుట
కునుకు	అ	నిద్రాయాం	నిద్రించుట
కుప్పించు	అ	ఉత్ప్లుతనోద్యమే	ఎగయుట కుద్యుక్తుండౌట
కుప్పటించు } కుప్పళించు }	స (గ్రా)	వాసస్సంహత్యపాణిభ్యాంనిర్ణేజనే	బట్ట-ముద్దగాఁజేసి రెండుచేతులతో నుదుకుట
కుమ్ము	స	అవహననే	డంచుట
		పశ్వాది విషోథనేచ	ఆవు మొదలైనవి పొడుచుట
కుముల	అ	అంతరేవనిర్దాహే	లోఁగానే నిశ్శేషముగాఁ గాలిపోవుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
కుమ్మరించు	స	కుంభాదీనవపాత్ర్య తదం తస్థధాన్యాదినామధః క్షేపే	కుండ మొదలయినవానిని బోర్లించి దానిలోనుండు ధాన్యాదులను గ్రింద పోయుట
క్రుమ్మఱు	అ	సంచారే	సంచరించుట
కురియు	అ	వర్షస్రావే	వాన స్రవించుట
	స	వర్షణేచ	మేఘము వర్షించు
కుఱ్ఱు	స	ఉపాలంభే	తిట్టుట
కుఱుకొను	అ	త్వరాయాం	త్వరపడుట
కులుకు	అ	శృంగారచేష్టాయాం	శృంగారచేష్ట సేయుట
కుళ్ళగించు	స	కించిత్ఖననే	పాది మొదలైనవి కొంచెముగాఁ ద్రవ్వుట
కుళ్ళు	అ	ద్రవశైథిల్యే	మురిగిపోవుట
		ప్రచ్ఛన్నరోదనేచ	తనలోఁ దా నేడ్చుట
కుసలఁబడు	అ	విశీర్ణపతనే	విఱుగునట్లు పడుట
		ఉద్వేగేచ	దిగులుపడుట
కూఁకు-గ్రా	అ	అస్తమయే	అస్తమించుట
కూఁకొను-గ్రా, కూచుండు	అ	ఉపవేశనే	కూర్చుండుట
కూడు	స	ప్రాప్తౌ	పొందుట
	స	ఏకత్రోగణనాయాం	ఒక్కకలియఁగూడుట
		సంయోగే	కలియుట
	అ	యోగ్యతాయాంచ	యోగ్యమగుట
కూయు	అ	శ్వరవే	కుక్క యఱచుట
	స	ఆహ్వానే(దాక్షిణాత్యానాం)	పిలుచుట
కూరు	అ	నిద్రాయాం	నిద్రించుట
	స	ప్రాప్తౌ	పొందుట
	స	ఖాతాదిపూరణేచ	గాతము మొ॥ పూడ్చుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము
కూర్కు	అ	నిద్రాయాం	నిద్రించుట
కూర్చు	స	సంయోజనే	కూడునట్లు చేయుట
		పత్రాసూత్రనిర్మాణేచ	విస్తరిగుట్టుట
కూర్చుండు	అ	ఉపవేశనే	ఉపవిష్టుఁడగుట
కూలు	అ	మృతౌ	చచ్చుట
		వృక్షాదిపతనేచ	చెట్టు మొదలైనది పడుట
కూలఁబడు	అ	విశీర్ణపతనే	కుసలఁబడుట
కెడయు	అ	మృతౌ	చచ్చుట
కెలుకు	స	లోడనే	కలియఁబెట్టుట, కుళ్ళగించుట
కెడలు, కెరలు, కెర్లు, క్రెళ్ళు } గ్రా	అ	ఉద్రేకే, కోపేచ	ఉద్రేకించుట, కోపించుట
కేకరించు	స	అంతశ్శ్లేష్మాకర్షణే	లోపలనుండు శ్లేష్మమునాకర్షించుట
కేటాయించు-గ్రా	స	పృథగ్భావే	పృథక్కరించియుంచుట
కేరు	అ	అత్యుత్సాహేనహాసే	అత్యుత్సాహము చేతనవ్వుట
కొంకు	అ	హ్రీయాభయే	లజ్జచేత భయపడుట
కొట్టు	స	ప్రహారే	ప్రహరించుట
		ఛేదనేచ	ఛేదించుట (తలకొట్టు-చెట్టుకొట్టె)
కొట్లాడు	అ	కలహే	కలహించుట
కొండాడు	స	స్తుతౌ	స్తుతియించుట
కొణుగు	స	ఉపాంశుజల్పనే	మెల్లగా మాటలాడుట
కొతుకు, కొద్దుకు	అ	భయవికారే	భయవికారము నొందుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
కొను	స	గ్రహణే క్రయణేచ	గ్రహించుట క్రయముసేయుట
కొనుక్కొను	స	స్వార్థక్రయణే	తనకైక్రయముసేయుట
కొనియాడు	స	స్తుతౌ	స్తుతియించుట
కొనిపోవు కొంపోవు	స	గృహీత్వాగమనే	గ్రహించుకొనిపోవుట
కొఱుకు	స	దంశనే	కఱచుట
కొఱలు	అ	పూర్తౌ	నిండుట
కొలు	స	మానే	మానముసేయుట (ధాన్యాదులుకొలుచు)
		సేవాయాంచ	సేవించుట
క్రొవ్వు కొవ్వు	అ	మదే	మదించుట
కొసరు కొసుకు	స	అతికాంక్షాయాం	మిక్కిలికోరుట
		దానానంతరం పునఃకించిద్దేయమితిప్రార్థనాయాంచ	ఇచ్చినవెనుక మరలఁ గొంచెమిమ్మనిప్రార్థించుట
కోడు	స	తండులాదివివేచనే	బియ్యము మొదలైనవానిని బృథక్కరించుట
కోపగించు	అ	కోపే	కోపపడుట
కోయు	స	పుష్పాద్యపచయే	పుష్పాదులు చెట్లలోనుండి గ్రహించుట
		లవనే	పైరుమొదలైనవికోయుట
కోరు	స	కాంక్షాయాం	కాంక్షించుట
		వరణేచ	వరించుట
కోరుకొను	స	వరణే	వరించుట
కోరాడు	స	వరాహాదీనాంమృదాద్యుత్ఖాతవికిరణాద్యా	పందులుమొదలైనవి మట్టిత్రవ్వియావలనావలవెదచల్లుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
క్రోలు	స	పానే	త్రాగుట
కోల్పడు	అ	స్వార్థవ్యపనాశనే	పోఁగొట్టుకొనుట
కోల్పుచ్	స	నాశనే	నశింపఁజేయుట
కోలుమసఁగు	అ	విజృంభణే	విజృంభించుట
కోట్లలఁజేయు	స	రణోద్యోగకరణే	రణోద్యుక్తముగాఁజేయుట
కొకొను ప్రా	స	ప్రాగన్యదీయ స్యార్థస్య కార్యస్య వాస్వవశీకరణే	మున్నొకనిదిగానున్న యర్థమునైనఁ గార్యమునైన స్వవశముగాఁ జేసికొనుట
కౌఁగిలించు	స	ఆలింగనే	ఆలింగనము చేసికొనుట

గ

గ్రక్కదలు	అ	భృశచలనే	మిక్కిలి కదలుట
గట్టించు	స	ఘట్టనయాపూరణే ఫలకే మష్యాదినా పూర్వరూపవ్యపనయనేచ	ఘట్టనచేసికూరుట పలకమీఁదమసి మొదలైనవానిచేత మొదటిరూపు మాపుట
గడు	అ	అతిక్రమణే	అతిక్రమించుట
	స	లంఘనేచ - ప్రా	దాఁటుట
గడించు, గణించు	స	ఆజ్ఞనే	ఆజ్ఞించుట
గండరించు	అ	ఆవిర్భావే	ఆవిర్భవించుట
గడఁదేరు, గడఁదీరు	అ	ప్రౌఢతాయాం	ప్రౌఢుఁడౌట
గతుకు	స	శునఆస్వాదే	కుక్కయాస్వాదించుట
గంతుగొను, గంతుగొట్టు	అ	మృతౌ	చచ్చుట
గదుము, గదుముకొను, గదురు	స	ప్రాప్తౌ	పొందుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
గదురుకొను	స	ధర్షణే	ధర్షించుట
గద్దించు } గదమాయించు }	స	ధిక్కారే గ్రా	ధిక్కరించుట
గద్దరించు	అ	ముఖాదేరుచ్ఛూనతాయాం	ముఖము మొదలైనవుబ్బుట
గలతరించు	అ	ఆకస్మికపులకోద్గమే	ఆకస్మికముగా గగురువొడుచుట
గలవరించు } గలబరించు }	స	పాత్రజలవిలోడనే	పాత్రలోనీళ్లుకలియఁబెట్టు
గాఁడు	స	వేధనే	బాణాదులచేత గ్రుచ్చుట
	అ	విద్ధతాయాంచ	బాణాదులుగ్రుచ్చుకొనుట
గారవించు	స	ప్రీణనే	ప్రీతిసేయుట
గాలించు	స	పాత్రేజలేనతండులాదిషుపాషాణశోధనే	పాత్రలో జలముచేత బియ్యము మొదలైన వానిలోని ఱాళ్లుశోధించుట.
		మార్గణేచ	వెదకుట
గిచ్	స	నఖశోదనే	గోళ్లతోరక్కుట [ట
గింజు గ్రా	స	కార్పణ్యయాచనే	కార్పణ్యముగ యాచించు
గింజుకొను } గిజగిజలాడు }	అ	ఆపదాహస్తపాదాదికర్షణే	ఆపదచేతఁ గాలుసేతులు నీడ్చికొనుట
గిట్టు	అ	మృతౌ	చచ్చుట
		సమ్మతౌచ	సమ్మతమాట
గిఱిగొను	స	పరివేష్టనే	చుట్టుకొనుట
గిలుబాడు	స	చౌర్యే	దొంగిలించుట
గిల్లు	స	అంగుష్ఠతర్జనీభ్యామూర్వాదాచర్మోద్గ్రహణే	అంగుష్ఠతర్జనులచేతఁదొడ మొదలైనచోటులఁ జర్మమునుబట్టి లాగుట
		నఖక్షతకరణేచ	నఖక్షతము సేయుట. పండ్లు గిల్లెను

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
గీచు	స	రేఖాకారక్షతే	రేఖాకారముగాక్షతముసేయుట
గీటు	స	అసనే	చిమ్ముట
గీటుకొను	స	సంకేతే	సంకేతముసేయుట
		ఛద్మనామారణేచ	ఛద్మనగాఁజంపుట
గీటడఁచు	స	మారణే	చంపుట
గీయు గీరు (గ్రా)	స	రేఖాలిఖనే	రేఖగావ్రాయుట
గీఱు	స	ఫలాద్యాస్వాదనభేదే	దంతములతో ఫలాదుల నుజీఁకుట
		బాణప్రయోగే	బాణములుప్రయోగించుట
		ప్రహారేచ	ప్రహరించుట
గీఱుకొను	స	సంకేతే	సంకేతముసేయుట
గ్రుంకు	అ	హైన్యే	తగ్గుట
		మజ్జనే	మునుఁగుట
		అస్తమయేచ	అస్తమించుట
గ్రుచ్చు గుచ్చు	స	శలాకాదీనామంతః ప్రవేశే	కడ్డిమొదలైనదానిని లోపలికిఁ దూర్చుట
గుంజు	స	హఠాత్కర్షణే	బలాత్కారముగా నీడ్చుట
		వాసస్సంహత్యపాణిభ్యాంనిర్ణేజనేచ	బట్టముద్దగాఁజేసి రెండుచేతులతో నుదుకుట
గుజగుజలాడు	అ	మిథోజల్పనే	ఒక విషయమై రహస్యముగాఁ గుంపులుగూడి మాటలాడుకొనుట.
గుంజులాడు	స	హఠాదన్యోన్యాకర్షణే	బలాత్కారముగా నొకనినొకఁడీడ్చుకొనుట
గుటుక్కను (గ్రా) గుండువేయు	అ	మృతౌ	చచ్చుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుగర్థము.
గుండ్రించు	అ	పిత్తదోషేణఆంత్రభ్రమణే	పిత్తముచేతఁబ్రేగులుదిరుగుట
గుద్దు	స	ముష్టిఘాతే	పిడికిటంగొట్టుట
గుద్దులాడు	స	అన్యోన్యముష్టిఘాతే	ఒకనినొకఁడు గుద్దుకొనుట
గుద్దలించు	స	కుద్దాలేనఖననే	గుద్దలితోఁద్రవ్వుట
గుదియించు	స	అవస్థాపనే	నిలుపుట
గుదగుదలాడు	అ	సగద్గదరోదనే	డగ్గుత్తికతో నేడ్చుట
		మిథోజల్పనేచ	ఒకనివిషయమైరహస్యముగా గుంపులుగూడి మాటలాడుకొనుట
గునియు	అ	ప్రీతివిస్రంభాస్పంద మందగమనాయాం	చనువుచేత మెల్లమెల్లగా నడుగుట
గుప్పు	స	గాఢావఘాతే	గట్టిగాదంచుట
గుప్పటించు గ్రా గుప్పళించు	స	వాసస్సంహత్యపాణిభ్యాంనిర్ణేజనే	బట్టముద్దగాఁజేసి రెండుచేతులతో నుదుకుట
గుంపించు	స	ఈర్ష్యయావికృతభాషణే	ఈర్ష్యచేత వికారపు మాటలాడుట
గుబాళించు	అ	ప్రకాశే	ప్రకాశించుట
గుబుకు గుముకు	స	ముష్టితాడనే	పిడికిట_తాడనముచేయుట
గుఱుకొను	అ	ఉద్యోగే	ఉద్యోగించుట
గుఱువెట్టు గుఱ్ఱువెట్టు	అ	నిద్రాయాంకంఠఘోషే	గుఱకవెట్టుట
గుఱ్ఱు	అ	అసమ్మత్యాకోపే	అసమ్మతిచేతఁ గోపించుట
గుసగుసలాడు	అ	ఉపాంశుమంత్రణే	రహస్యముగా నాలోచించుట
గెంటు	స	నోదనే	త్రోయుట
	అ	విషమచలనేచ	ఎచ్చుతగ్గుగాఁగదలుట
గెంట్లు గ్రా	అ	విషమచలనే	ఎచ్చుతగ్గుగాఁగదలుట
గెట్టించు గ్రా	స	ఘట్టనయాపూరణే	ఘట్టనచేసికూరుట

ధాతువు			సంస్కృతార్థము	తెనుఁగర్థము.
			ఫలకేమష్యాదినా పూర్వరూపవ్యపనయనేచ	పలకమీఁద మసి మొదలైనవానిచేత మొదటిరూపు మాపుట
గెలు		స	జయే	జయించుట
గేడించు		స	బహిరపనోదనే	అవతలికిఁద్రోయుట
గేలించు	గ్రా	స	అపహాసే	అపహాసముచేయుట
గ్రొచ్		స	ఖననే	త్రవ్వుట
గొణుగు గొనుగు		స	ఉపాంశుజల్పనే	తనలోఁదాను మెల్లగామాటలాడుట
గొఱుగు		స	క్షురకర్మణి	క్షౌరముచేయుట
గోఁకు		స	కండూయనాదౌ	దురదతీరునట్లు గోళ్లతోఁగీచుట (కుండగోఁకెనను)
గోజు గోజులాడు		స	ముహుర్వివేచనే అవిమోచనేచ	మాటిమాటికి వివేచించుట విడువనివాఁడగుట
గోజారు		స	ముహుర్యాచనే	మాటిమాటికి యాచించుట
గోలించు		స	స్నేహభర్జనే	చమురుపోసి వేయించుట

చ

చక్కాడు	స	మారణే	చంపుట
చచ్	అ	మృతౌ	మృతుఁడౌట
చతికిలఁబడు చదికిలఁబడు	అ	విశీర్ణపతనే	కూలఁబడుట
చదియు	అ	చూర్ణీభావే	చూర్ణమగుట
చదుపు	స	మారణే	చంపుట
చదువు	స	విద్యాభ్యాసే పఠనేచ	విద్యయభ్యసించుట పఠియించుట
చను	అ	గమనే అర్హత్వేచ	పోవుట తగుట
చనుదెంచు	అ	ఆగమనే	వచ్చుట
చప్పరించు	స	ఆస్వాదవిశేషే	రుచిచూచుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
చమురు }	స	స్నేహలేపనే	నెయ్యి మొదలైనవి పట్టించి రాచుట
చరుము }		ఆమర్శనేచ	తడవుట
చఱ	స	ఆస్ఫాలనే	అప్పళించుట
చఱు		ప్రహారే	కొట్టుట
		అయఃప్రభృతిశలాకాకర్షణే	అయస్సు మొదలగునవి పొడిగించుట
చల్లు	స	ప్రోక్షణే	ప్రోక్షించుట
		బీజావాపే	విత్తనము వేయుట
		వికిరణేచ	వెదచల్లుట
చల్లారు	అ	ఊష్మశాంతౌ	వేఁడిలేనిదవుట
		అగ్నిశాంతౌచ	నిప్పుశమించుట
చలివాపు	స	భయవారణే సాంత్వనే	భయముదీర్చి బుజ్జగించుట
చాఁచు	స	ప్రసారణే	ప్రసరింపఁజేయుట
చాటు }	స	వీథ్యాముద్ఘోష్య సర్వేషాంజ్ఞాపనే	వీథిలోన నుద్ఘోషించి యందఱకును దెలియఁజేయుట
చాటించు }			
చాఁను	స	శాణాదిషుఘర్షణే	సాన మొదలగువానిమీఁద రాచుట
చాఁపు	స	ప్రసారణే	ప్రసరింపఁజేయుట
చాఱు	స	ఖలాదౌ సమ్మార్జన్యాదినా ధాన్యాదీనాం రాశీకరణే	కళ్ళము మొదలైనవానిలోఁ జీపురుకట్ట మొదలైనవానిచేత ధాన్యాదులు ప్రోగుసేయుట.
చాలు	అ	పర్యాప్తౌ	పర్యాప్తమగుట
		శక్తౌచ	శక్తుండగుట
చాలించు	స	కార్యవిరమణే	పని నిలుపుట
చాల్పడు	అ	యావత్పతనే	అంతయుఁబడుట
చిక్కు	అ	కార్శ్యే	కృశించుట
		లాభే	లభించుట
		శేషే	మిగులుట
		హస్తగ్రాహేచ	చేతికిఁబట్టువడుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
చిక్కువడు	అ	తంతూనాం పరస్పరమేళనే	దారములు పరస్పరము మేళనవగుట
		కష్టప్రాప్తౌ	కష్టమునొందుట
		హస్తగ్రాహే చ	చేతికిఁబట్టువడుట
చిక్కుకొను	అ	లగ్నతాయాం	అంటుకొనుట
		పరాధీనతాయాం చ	పరాధీనుఁడవుట
చిగిర్చు, చిగిరించు	అ	పల్లవోత్పత్తౌ	పల్లవించుట
చించు	స	వస్త్రాదీనాం ద్వైధీకరణే	వస్త్రములు మొదలైనవానిని రెండుగాఁ జేయుట
చిచ్చికొట్టు	స	బాలానాం ప్రస్వాపనే	పిల్లకాయలనిద్రపుచ్చుట
చిట్లు, చిటులు	అ	శుష్కఫలాదీనాం స్వతస్సశబ్దవిదళనే	ఎండినఫలాదులు తనకుఁదానె ధ్వనిగాఁ బగులుట
చిటారించు గ్రా	స	కోపవికృతౌ	కోపము చేతవికృతమగుట
చిత్తగించు	స	బుద్ధ్యారోహే	బుద్ధికిఁదెచ్చుకొనుట
చితుకు, చిదుకు	అ	విశీరణే	విశీర్ణమగుట
చిదుపు, చిదుము	స	మారణే	చంపుట
		విశీర్ణకరణే చ	విశీర్ణముగఁ జేయుట
చిందు	అ	స్యందనే	ఒలుకుట
చినుకు	అ	వృష్టౌ	వర్షించుట
చినుఁగు	అ	వస్త్రాదిభేదే	వస్త్రాదులు బద్దలగుట
చిన్నవోవు	అ	ఖేదే	ఖిన్నుండవుట
చిప్పిలు	అ	ఉద్గమే	ఉబుకుట
చింపు	స	ఛేదనే	చినుగునట్లు చేయుట
చిముడు	అ	అతిపాకదూషితే	అతిపాకముచేతఁ జెడిపోవుట
చిమ్ము	స	అసనే	మీటుట
చిరుఁగు	అ	వస్త్రాదిభేదే	వస్త్రాదులుభిన్నమౌట
చిరుతలువారు, చిరుతలుగ్రమ్ము	అ	తేజోతిశయదర్శనేన చక్షుఃప్రతిఘాతే	మిక్కిలి తేజస్సును జూచుటచేతఁ గన్నులు చెదరుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
చిటుము	స	విశీర్ణకరణే	చిదుకునట్టులు చేయుట
చిటచిటలాడు చిఱ్ఱుముఱ్ఱాడు	అ	కోపవికారే	కోపవికారము నొందుట
చిలుకు చిల్కు	స	మథనే ప్రోక్షణేచ	మథించుట ప్రోక్షించుట
చిలకరించు	స	ప్రోక్షణే	ప్రోక్షించుట
చిర్వ్వ	స	తక్షణే	చెక్కుట
చివుకు	స	శైథిల్యే ఆస్వాదవిశేషేచ	శిథిలమాట, అనఁగాఁ బ్రాఁతగిలుట ఫలాదులాస్వాదించుట
చీకాకుపడు చీదరపడు	అ	వ్యాకులత్వే	వ్యాకులుండగుట
చీదు	స	నాసామలనిస్సారణ క్రియాయాం	చీమిడి పోవునట్లు చేసికొనుట
చీదు	స	ఛేదనే	బద్దలుచేయుట
చీఱు	స	ఆహ్వానే	పిలుచుట
చీలు	స	వంశాదిదళనే	వెదురు మొదలైనవి బద్దలవుట
చీవు	స	తక్షణే	చెక్కుట
చుట్టు	స	వేష్టనే	వేష్టనసేయుట
చుట్టుముట్టు చుట్టుకొను చుట్టువేయు	స	పరివేష్టనే	పరివేష్టించుట
చుఱుపుచ్	స	దహనే	కాల్చుట
చూచు	స	దర్శనే	దర్శనము సేయుట
చూఁడు	స	దహనే	కాల్చుట
చూపట్టు	అ	దర్శనవిషయతాయాం	అగపడుట
చూపెట్టుకొను చూపట్టుకొను	స	ప్రతీక్షాయాం అనుపద్రవదర్శనావస్థానేచ	ప్రతీక్షించుట ఉపద్రవము రాకుండఁ జూచుచుండుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
చెక్కు	స	తక్షణే	తక్షణము సేయుట
		ఉపగూహనే	దోఁపుట
		ఉపర్యుపరిఖననే	పయిపయిగాఁ ద్రవ్వుట
		ప్రతివపనే చ	రత్నములు చెక్కైననియును
చెక్కుచెదరు	అ	ఈషద్భంగే	ఈషద్భంగమగుట
చెంగు	అ	క్రీడాదిషుపరాభవే	ఆట మొదలైనవానిలోఁ బరాభూతుఁడగుట
చెంగలించు	అ	ప్రకాశే	ప్రకాశించుట
చెటాయించు(గ్రా)	అ	విరోధే	విరోధమవుట
చెట్టవట్టు	స	వివాహే	వివాహమవుట
చెడు	అ	కార్యవైకల్యే	కార్యవైకల్యమగుట
చెణకు, చెణుకు	స	స్పర్శే	స్పృశించుట
చెదరు, చెదురు	అ	ఉత్పత్యషరితఃప్రసరణే	ఎగసియింతటను బ్రసరించుట
		సేనాపరాభవే	దండు పరాభూతమగుట
		చలనే చ	కదలుట
చెందు	స	ప్రాప్తౌ	పొందుట
చెనయు	స	స్పర్శే	స్పృశించుట
చెప్పు	స	ఉక్తౌ	పలుకుట
చెమర్చు, చెమ్మటిలు, చెమ్మగించు	అ	ఆర్ద్రీత్వే	ఆర్ద్రీమగుట
చెఱువు	అ	ఉపగూహనే	దోఁపుట
చెఱుగు	స	పరాపవనే	చేటతోఁ దవుడు మొదలైనది విడఁజేయుట
చెఱుచు, చెఱుపు	స	కార్యవైకల్యకరణే	కార్యవైకల్యము సేయుట
చెఱలాడు	అ	వప్రక్రీడాయాం	దరికోరాడు
చెఱుము	స	లేపనే	రాచుట

ధాతువు		సంస్కృతార్థము	తెలుఁగర్థము.
చెల్లు	అ	ఋణనిర్యాతనే	అప్పుదీఱుట
		అప్రతిబంధే	ప్రతిబంధము లేనిదవుట
		మృతౌచ	చచ్చుట
చెలఁగు	అ	శోభాయాం	శోభించుట
చెలరేఁగు	అ	అతివ్యాప్తౌ	మిక్కిలి వ్యాపించుట
		అత్యుద్ధతౌచ	మిక్కిలి నుద్ధతుండవుట
చేకుఱు, చేకూఱు, చేకూడు	అ	హస్తగతే	హస్తగతమౌట
		ఆనుకూల్యేచ	అనుకూలమగుట
చేటుమూఁఱుగు, చేటుమూడు, చేడ్పడు	అ	దైవప్రాతికూల్యప్రాప్తౌ	దైవప్రాతికూల్యము పొందుట
చేఁదు	స	నికురణే	భావి మొదలైనదానిలోనుండి నీళ్ళు చేఁదుట
చేఁపు	అ	క్షీరప్రస్నవే	పాలు ఉబుకుట
	స	క్షీరప్రస్నవకరణేచ	ఆవు పాలుబుకఁజేయుట
చేపడు	అ	హస్తగతే	హస్తగతమౌట
చేపట్టు	స	అవలంబే	అవలంబించుట
		వివాహేచ	వివాహమగుట
చేమోడ్చు	అ	ప్రణామే	మ్రొక్కుట
చేయు	స	కరణే	సలుపుట
చేరు	స	ప్రాప్తౌ	పొందుట
	స	ఉపధానే	ఆనుకొనుట
	అ	హస్తగతేచ	హస్తగతమౌట
చేరుచు, చేర్చు	స	పుష్పాదిధారణే	పుష్పాదులు ధరించుట
		ప్రాపణేచ	పొందించుట
చొక్కు	అ	మత్తతాయాం	మత్తుగొనుట
		శ్రాంతౌ	బడలుట
		మృతౌచ	చచ్చుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము
చొచ్చు చొత్తెంచు	స	అంతఃప్రవేశే	లోపలికిఁ బ్రవేశించుట
చొనుపు	స	అంతఃప్రవేశనే బాణప్రయోగేచ	లోపలికిఁ బ్రవేశింపఁజేయుట బాణములు ప్రయోగించుట
చొప్పడు	అ	ఆనుకూల్యే	అనుకూలమగుట
చొప్పిల్లు	అ	ప్రకాశే	ప్రకాశించుట
చొరవేయు	అ	అంతఃప్రవేశే	లోపలికిఁ బ్రవేశించుట
	స	అంతఃప్రవేశనేచ	లోపలికిఁ బ్రవేశింపఁజేయుట

జ

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము
జంకు	అ	భయే	భయపడుట
జక్కించు	అ	అనవమృశ్యకరణే	విచారింపక చేయుట
జడియు	అ	భయే	భయపడుట
జడనుపడు	అ	బలహాన్యామాంద్యే	బలహానిచేత మందపడుట
జరుగు	అ	మనాగపసర్పణే కాలగతౌచ	మెల్లగా నావలఁబోవుట కాలము గడచుట
జల్లించు	స	తితఉభ్రామణేనశోధనే	జల్లెడలోఁ ద్రిప్పి పరిశోధించుట

ధ్వనే

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము
జల్లను జల్లుమను జలపరించు	అ	అనిష్టదర్శనశ్రవణాది జన్యకంపస్వేదపులకోద్భేదాదౌ	అనిష్టవస్తువును జూచుటవలనైన వినుటవలననైన శరీరము కంప స్వేదరోమాంచాదులుగలదగుట
జవుకు	అ		కురుపు మొదలైనది మెత్తగిలుట
జవురు	స	రజ్వాదినాతాడనే సమూహనేచ	త్రాడు మొదలైనవానితోఁ గొట్టుట ప్రోఁగుగాఁజేయుట
జవురుకొను	స	సమూహ్యగ్రహణే	ప్రోఁగుగాఁజేసి యెత్తికొనుట
జాడించు	స	జలేవస్త్రాదిప్రక్షిప్య మాలిన్యాపనయనే ప్రహారేచ	జలమునందు బట్ట మొదలైనదానిని వేసి మైలపోఁ గొట్టుట కొట్టుట

ధాతువు		సంస్కృతార్థము	తెలుగర్థము.
జాఱు	అ	పలాయనే	పలాయితుఁడౌట
		గ్రంథివిస్రంసే	ముడివిడిపోవుట
		పాదాదిస్ఖలనభేదే	కాలు మొదలైనది స్ఖలనమగుట
		జలస్రావే	నీళ్ళు స్రవించుట
		అపరాధే	తప్పుట
	స	విసర్జనేచ. గ్రా	విడుచుట మాటజాఱితినని
జాల్గొను	అ	ప్రవాహే	ప్రవహించుట
జితపడు	అ	అభ్యాసే	అభ్యస్తమగుట
		ఆనుకూల్యేచ	అనుకూలించుట (ఒఁబెనుట)
జిలుగు	స	శ్లిష్టసూక్ష్మలిఖనే	ఒకదానితోనొకటి కలియునట్లు సన్నముగా వ్రాయుట
జీరు జీరాడు జీరుకాడు	అ	లంబనే	వ్రేలుకాడుట
జుణఁగు జుణుఁగు	అ	పరాగతౌ	వెనుకఁదీయుట
జుఱ్ఱు	స	చోషణే	పాయసము మొదలైనది నోటితో ధ్వనిగా గ్రహించుట
జేవురించు జొత్తిల్లు	అ	అరుణీభావే	ఎఱ్ఱనవుట
జొబ్బిల్లు	అ	ఉద్గమే	ఉబుకుట
జోకొట్టు	స	బాలాననునీయ ప్రస్వాపనే	పిల్లకాయల నూరార్చి నిద్రపుచ్చుట
జోకు	స	ఉపాలంభే	తిట్టుట
జోడించు	స	ద్వితీయేనసంయోజనే	రెండవదానితోఁ గూర్చుట
జోపు	స	అపనోదనే	ఆవలఁద్రోయుట
జోలపాడు	స	బాలాననునీయస్వాపనే	పిల్లకాయలనూరార్చి నిద్రపుచ్చుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ట			
టక్కు, టక్కుచేయు, టక్కులాడు	స	ప్రతారణే	వంచనసేయుట
డ			
డగ్గఱు	అ	సన్నిధానే	సమీపించుట
డమ్మచు గ్రా	అ	మృతౌ	చచ్చుట
డయ్యు	అ	బలహానౌ	బలహీనుఁడగుట
డాఁగు	అ	అదృశ్యతాయాం	అదృశ్యుండవుట
డాపలించు	అ	పార్శ్వదేశప్రాప్తౌ	ప్రక్కఁజేరుట
డాయు	స	సన్నిధానే	సమీపించుట
డిగు, డిగ్గు	అ	అవతరణే	దిగుట
డించు	అ	మృతౌ	చచ్చుట
డిందుపడు	అ	బలహానౌ	బలహీనుండవుట
డిల్లపడు	అ	నిశ్చేష్టతాయాం	నిశ్చేష్టుండవుట
డీకొను	స	కలహాభ్యుత్థానే	ఎదిరించుట
డీలుపడు	అ	బలహానౌ	బలహీనమవుట
డుయ్యు	అ	ముష్ట్యాదిభిర్నిస్సరణే	పిడికిలి మొదలైనదానివలన జాటిపోవుట
		పరాగతౌ	వెనుకదీయుట
		విస్రస్తేచ	విచ్చిపోవుట
డుల్లు	అ	పతనే	పడుట
డులుచు	స	అవస్రంసనే	వదలించుట
		పాతనేచ	పడవేయుట
డెక్కు	స	అవరోధనే	అడ్డగించుట
డొంకు	అ	హైన్యే	తగ్గిపోవుట
డొల్లు	అ	పతనే	పడుట
		పరివర్తనేచ	పొర్లుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
		త	
తక్కు	అ	శేషే	మిగులుట-తక్కినదియని
		పరిహారేచ	పరిహరించుట-పోకతక్కనని
తగు	అ	అర్హతాయాం	అర్హుండవుట
తగ్గు	అ	హ్రాస్యే	తక్కువగుట
తగులు	స	ప్రాప్తౌ	పొందుట
	స	స్పర్శే	అంటుట
	అ	లగ్నేచ	పట్టుపడుట
తగుల్పడు	అ	లగ్నే	పట్టువడుట
తగులుకొను	అ	లగ్నే	పట్టువడుట
		దగ్ధేచ	కాలుట
తగలవేయు	స	దహనే	కాల్చుట
		వ్యతిషంజనేచ	అంటునట్లుచేయుట
తగలఁబడు	అ	దగ్ధే	కాలుట
త్రచ్	స	మథనే	మథించుట
తట్టు	స	తాడనే	తాటించుట
తటాయించు గ్రా	స	నిర్భిద్యగమనే	భేదించుకొనిపోవుట
తడయు	అ	ఆలస్యే	ఆలస్యముసేయుట
తడియు	అ	ఆర్ద్రీభావే	ఆర్ద్రీమవుట
తడవు తడువు	స	ఆమర్శనే	అంతటస్పృశించుట
తండు	స	దేయార్థోద్గ్రహణే	ఈవలయునర్థమును రాఁబట్టుట
తడఁబడు తత్తఱిలు తత్తరిల్లు తత్తరపడు తత్తరకొను	అ	సంభ్రమే	తొట్రుపడుట
తందరిలు తందరిల్లు	అ	సంభ్రమే	తొట్రుపడుట
తన్ను	స	పాదతాడనే	పాదములతోఁగొట్టుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
తనకు తనరు తనర్చు	అ	ప్రకాశే	ప్రకాశించుట
తనియు	అ	తృప్తౌ	తృప్తినొందుట
తన్నుకాడు	అ	పిష్టపేషణేనావిమోచనే	పట్టినదిపట్టుగా విడువనివాఁడౌట
		స్వయంస్వపాదతాడనే	తన్నుఁదానుదన్నుకొనుట
		అన్యోన్యపాదతాడనేచ	ఒకనినొకండు తన్నుకొనుట
తన్నులాడు	అ	అన్యోన్యపాదతాడనే	ఒకనిచేతనొకండుతన్నువడుట
తప్పు	స	అతిక్రమే	అతిక్రమించుట
తమరు	అ	చలనే	కదలుట
		పరాగతావిత్యేకే	వెనుకఁదీయుట
తమకించు	స	అత్యనురాగే	మిక్కిలియనురాగమువొందుట
తరలు	అ	చలనే	చలించుట
		నిర్గమనేచ	బయలువెళ్లుట
తర్లు	అ	ప్రస్థానే	పయనమగుట
తరు	స	మథనే	మథించుట
తరతరలాడు	అ	అతిసంభ్రమే	మిక్కిలినిదొట్రుపడుట
తలుగు	స	హీనతాయాం	తక్కువౌట
		ఫలాదీనామవఖండనేచ	ఫలాదులు రెండుచేతులతోఁబట్టుకొని కోయుట
తఱుము	స	ధావతోనుధావనేన వేగజననే	పరుగెత్తువానివెంబడిఁ దానును బరుగెత్తుచు వానికి వేగముపుట్టించుట
		ఆక్రమణే	ఆక్రమించుట
		శాణోల్లేహనే	తఱిమెనపట్టుట
తఱుము	స	ధావతోనుధావనేనవేగజననే	పరుగెత్తువాని వెంబడిఁ దానును బరుగెత్తుచు- వానికివేగముపుట్టించుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
తఱియు	స	ప్రవేశే	ప్రవేశించుట
తఱలు	అ	నిర్గమనే	బయలువెళ్ళుట
		భయేచ	భయపడుట
తఱిమిడు	స	భ్రామణే	గిఱగిఱఁద్రిప్పుట
తటిగొను	అ	ఉద్యోగే	ఉద్యుక్తుండవుట
తఱియఁజొచ్చు	స	సమ్యగంతఃప్రవేశే	లెస్సగా లోను బ్రవేశించుట
తలఁ	స	స్మరణే	స్మరించుట
		విచారేచ	విచారించుట
తలఁకు	అ	భయే	భయపడుట
తలఁగు	అ	అపసర్పణే	తొలఁగుట
	స	వ్యపనాశనేచ	పోఁగొట్టుట
తలరు	అ	శోభాయాం	శోభించుట
తలిర్చు	అ	పల్లవోత్పత్తౌ	పల్లవించుట
తలపెట్టు	స	ఆరంభే	ఆరంభించుట
తలపడు	అ	కార్యాతిప్రవేశే	మిక్కిలియుఁబనిలోఁబ్రవేశించుట
తలపోయు తలపోసికొను	స	యావద్దుఃఖావేదనే	ఉన్నదుఃఖ మంతయుఁ జెప్పుకొనుట
తల్లడిలు తల్లడిల్లు తల్లడించు తల్లటించు తల్లడపడు	అ	సంభ్రమే	తొట్రుపడుట
తళుకొత్తు	అ	ప్రకాశే	ప్రకాశించుట
త్రవ్వు తవ్వు	స	ఖననే	ఖననముచేయుట
తవుడు తవుడుకాడు	స	ఆమర్శనే	అంతట స్పృశించుట
తవులు తాఁకు	స	స్పర్శే ప్రాప్తౌచ	స్పృశించుట పొందుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
తాగు త్రాగు	స	పానే	పానముసేయుట
తాఁచు	స	పాదతాడనే	తన్నుట
తాటించు	స	తాల్యాదివాదనే	దవుడలు మొదలైనవానిని జప్పుడు చేయుట
తారు	స	నిలీయదర్శనే	పొంచుట
		విహ్వాలతాయాంచ	సొలిసిపోవుట
తార్చు	స	ప్రాపణే	పొందించుట
తారసిలు తారసిల్లు తారసించు	అ	సన్నిధానే	సమీపించుట
తార్కాణించు	స	నిదర్శనే.	నిదర్శనముసేయుట
తారుమారవు	అ	వైకల్యే	చెడిపోవుట
తాఱు	అ	ధావనే	పరుగెత్తుట
	స	నిలయనే	డాఁగుట
		హరణేచ	హరించుట
తాఱించు	స	ధావనకరణే	పరుగెత్తించుట
తాల్చు	స	ధారణే	ధరించుట
		శూర్పాదీనాంతండులాదిషుఫలీకరణాద్యపాకరణే	చేట మొదలైనవానిచేత బియ్యము మొదలైన వానియందలి తవుడు మొదలైనది పోఁగొట్టుట
తాళు	స	సహనే	సహించుట
తాలించు తాళించు	స	శాకాదిసంస్కారే	కూర మొదలైనవానికిఁ దాలింపుచేయుట
త్రావు	స	పానే	పానముసేయుట
తిగుచు	స	గ్రహణే	గ్రహించుట
తిట్టు	స	శాపే	శపించుట
తిను	స	భక్షణే	భక్షించుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
త్రిప్పు }	స	పర్యావర్తనే	మళ్ళించుట
తిప్పు }		భ్రామణే	తిఱుగఁజేయుట
	అ	పిత్తదూషితేచ	పిత్తదూషితమగుట
త్రిమ్మరు	అ	సంచారే	సంచరించుట
తిరుచు	స	కార్పణ్యయాచనే	కార్పణ్యముగ యాచించుట
తిరివడు }	అ	మనఃకాలుష్యేణ	మనస్సు కలఁతపొంది తొట్రుపడు
తిరుగుడువడు }		సంభ్రమే	ట
తిరుగఁబడు }	అ	రోషేణాభ్యుత్థానే	రోషముచేత నెదిరించుట
తిరగఁబడు }		మనఃకాలుష్యే	మనస్సునఁ గలఁతనొందుట
		పునరారంభేచ	మళ్ళి యారంభింపఁబడుట
తిరుగు	అ	పర్యావృత్తౌ	మళ్ళుట
		సంచారేచ	సంచరించుట
తిఱుగు	అ	భ్రమణే	భ్రమించుట, గిఱగిఱఁ దిరిగెనని
తిలకించు	స	దర్శనే	చూచుట
తివుచు }	స	గ్రహణే	గ్రహించుట
తివియు }			
తివురు	స	కాంక్షాయాం	కోరుట
తీండ్రించు	అ	ప్రకాశే	ప్రకాశించుట
తీయు	స	గ్రహణే	గ్రహించుట
		చందనాదిఘర్షణే	గంధము నూఱుట
		అపహరణే	అవతలఁబెట్టుట
	అ	వ్రణాదివేదనాయాంచ	తీపుఁదీయుట
తీరు	అ	నాశే	నశించుట
తీఱు		కార్యాంతరాభావే	వేఱుగాఁ బనిలేని దవుట
		వివాదనిష్కర్షే	వివాదము నిష్కృష్ట మవుట
		నిష్ణాతే	నేర్పరియవుట
		ఋణనివృత్తౌ	అప్పు నివృత్తించుట
త్వరించు	స	త్వరాకరణే	త్వరచేయుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
త్రుంగు	అ	మృతౌ	చచ్చుట
		శకలీభావేచ	తునియలవుట
తుటాయించు గ్రా	అ	విచ్ఛేదే	విచ్ఛిన్నమవుట
తుడు	స	ఆమర్శనే	తడవుట
